మ॥ వడిమున్నాఁచి వెలందిబత్తియుఁ జేదిన్ వాటిల్లనాఱేని మే।
లడుగున్ దమ్ముల బ్రాలియిట్లు సెలవియ్యన్ మీకుఁజందంబె నే।
గడెయేనిన్ మిముఁబాసినిల్వఁగలనే కాఱగ్గినన్నేగఁబం।
పుఁడువే బాముల కేని నే నెడయ మిమ్మున్ గూరిమిన్ బేరిమిన్॥ 148

క॥ వగతెగుదలఁగనుఁగొనిమదిఁ। దెగుతెంపొనరించినాల్గుదెసలున్
దెసలం।దఁగవచ్చెడియాయెరగలి। సెగనామెయిఁజలువగొలుప సె
లవిమ్మనుడున్॥ 149

మ॥ సకినీవిట్లుగడంగిచిచ్చుఱకనిచ్చన్ గుందియాపట్టితే।
ప్పకనీపైనితలంపుమైగెడయు,నాపైసేగి నేనుండనే। [యిం।
టికి,నెట్లోమెయిఁబాయుదున్,వడుగఁడొంటిన్ వెనన్ నేమానో
తకుఁదాఁద్రెళ్ళినమోసమా,రవడినాదన్ దీర్చుటట్లుండఁగన్ 150

చ॥ హరువదిగామ కాన,ననునగ్గిఁజొరన్ జననిమ్ము నాపుడున్।
గరితవశ్యావళిన్ మగఁడు గాలిడకుండఁగనాఁగిమీకునే।
వెరవెఱుఁగింప లేనయిన విన్నపమొండువినుండునిండుని।
బ్బరికమునించి,కాఁగలుగు పాట్లవి పాటిలుఁదప్ప కాపయిన్॥ 151

క॥ మీరేగినపిమ్మటనే। తీరుననిలుటొప్పునదియుఁ దెలుసువె చెలికిన్।
మీరున్ననీవికల్మలుఁ।గోరికయున్ ముగితివాలుగును జేసూలున్ 152

చ॥ అదియును గాక గాధికొడుకంపిన పాఱునికిందునే వెతల్।
పొదుగకయుండఁబ్రోవఁగల పోఁడిమియున్ మఱియప్పుఁదీర్పఁగాఁ।
నదనును గల్గు దీనమన కాఱడియున్ మదముట్టు,లేనిచో।
నాదపుఁబసిండి కైవడుగు నొంటమిఁజంపితి మన్నయాఁడికల్॥ 153

క॥ తడవిఁకనొనరింపకనా। కిద్దుఁడానతిఁగిత్తిఁజోరఁగ, నేర్చుచువడిఁ
గా। రడవిరగులొక్కనిమంటలు। మిడుఁగుఱులరుదెంచెమంటి
మింటికెగప్పఁగ॥ 154

గీ॥ అనుచుని వ్వెఱఁదలవ్రాల్చిపోయటంచుఁ। గలఁగినిట్టూర్చియేమి
యుఁబలుకలేక। యున్న పెనిమిటివలగొనియువిదబత్తి। పరఁగఁగే
ల్మోడ్చికారగ్గిఁజొరఁదలంచి॥ 155

గీ॥ అగ్గికెమరజనఁగనాలోహరిశ్చంద్రు। నక్కఁబాసిలోహితాస్యుఁ
డంత। నమ్మనేనువత్తుననిపోరువెట్టెత। న్నెత్తుకొమ్మటంచునేడ్వను
ఱలి॥ 156

గీ॥ నాయనాకన్నతండ్రిబిన్నారియదిగొ। వచ్చుకార్చిచ్చుఁజల్లార్చి
వత్తునంచుఁ। దలనివిరిచుంచుమువ్వి చెక్కిలినినొక్కి। తండ్రికడఁ
బంచితానాయితముగనడచి॥ 157

సీ॥ నీటఁదోఁచెడువాఁడకాటినేఁచెడుప్రోడ యంటఁగారానిక్రొమ్మం
టదంట। కప్పుదాగులచాల్పు మెప్పుతీరులవేల్పు యుల్లఱంబగుతే
జుబల్లిదుండ। బలుమినుక్కగమినిట్టతొలిపలుక్కగుమిత్తిట్ట యింపు
బల్తగరువార్వంపుదిట్ట। మంబరంబుతిరంబుసంబరంబుఁగరం
బు గ్రాలుజంటమొగంబుకడిఁదిజాణ। అరిబినామదివాసేఁతలం
దుమగని। నెపుడువేల్పనిపరఁగితినేనిదాను। నిజముపిడఁడేనిజల్ల
నైనిలిచివడువు। నరసిమనుపవెపెనిమిటిననుఁగుఁబట్టి॥ 158

గీ॥ అనుచునొడయనిదనడెందముననుబేర్మి। నిలిపిగెంటనియుఱిదియు
నిబ్బరంబు। గ్రాలఁదలఁపునుసమకట్టికేలుమోడ్చి। పరఁగఁబేర్చె
డిమొరగలినరుగుటయును॥ 159

సీ॥ చెలువార్గుచెంగల్వకొలఁకునఁజెరలాడు మించునందంపురాయం
చయనఁగఁ। దొగరుజొత్తిల్లుమోముగపూవుగుత్తులఁ జేరినసాబ

గురాచిలుకయనఁగ। సంచుమైఁబోడగట్టుసంజకెంజాయల రే
కెత్తుక్రొన్నెలరేకయనఁగ। తొలిజన్నిగట్టుమైతొవరుఁజాయలదం
డ నెలకొనుపలుకునెచ్చెలియనంగ। దీడుమంటలఁదలపూవువా
డకింత। చెక్కుచెమరకమైదీఁగెచెన్నుదఱుఁగ। కుందునాచం
ద్రమతిమీఁదనుప్పరంపు। దెరువరులు మెచ్చిననవానఁగురిసిరపు
డు॥ 160

క॥ కరువలియడంగె,మంటల। యురువడిగడముట్టె,సెగలయుల్లఱము
డిగెన్। బొరిఁబొరిఁబొవలఁణఁగెనుగా। రెరగలిసల్లారె వేల్పు తె
ల్లరువొగడన్॥ 161

క॥ ముందఱఁబరుగిడుతనయొఱ। గందన్ గనిచన్నుఁజేఁపికౌగిటికటు
దా। నందుకొనిగారబంపున్। బొందికఁజంద్రమతిచెక్కుఁబుడు
కుచుఁగూర్మిన్॥ 162

గీ॥ వేడ్కనురలెడికన్నీరువెల్లిగొనఁగ। సరగనేతేరిపెన్మిటికెరఁగఁ
గాంచి। గరితనీయట్టియిల్లాలుగలుగఁగాదె। యెరియుమంటలను
నగల్చుటిందుమనకు॥ 163

గీ॥ ఇంక నెన్నాడిక నేనిమునిన్నియకొన్న। తబిసిరవడినిదీర్పఁగాఁదగిన
యుపను। చిక్కనని తేఁడువడుగని జెలినినిసువుఁ। దోడుకొనిమె
ల్లమెల్లనఁద్రోవఁబట్ట॥ 164

క॥ ఇల్లలుకఁబండువగునే। బెల్లింపఁగఁగలవు వెరవు పెక్కువలనితా। ను
ల్లమునఁదలఁచి మెణకరి। యల్లననడుగిడుచుఁగదలనాలోఁచనకున్॥
165

గీ॥ ఏకతంబునఁగౌశికుఁడెదుటఁదోఁచి। యేకతంబునఁగంటె నేనెన్ని
యుపము। లెన్నినకొలందికంతంతకెదిగివీరి। పాటిమెఱయుచును
న్నదివీటిఁబోక॥ 166

శా॥ కొండల్ మాఁడెను, జొంపముల్ మలసె, బొగ్గుల్ గాఁగడుఁ
[మ్రాఁకులుఁ।
మండెన్, గండుమెకాలు గాలెఁ, బులుఁగుల్ మట్టాడ కేకూలెఁ, బి।
ట్టెండెఁ బ్రంతలు, కాని, చంద్రమతి యొక్కింతేని నైగందదే।
వందన్ జెందదు, చిన్నవోదలుకదా వంతేని గార్పిచ్చునన్॥ 167

ఉ॥ పఁడులు బూఁడులుఁ గడఁగియేఁ చెడులోపలి సూడుమూఁకఁ బో।
నాడియు నెండవానలకు నాఁకలిదప్పుల కెల్లనోర్చె నై।
వాడియు నెన్నియో వెతలపాలయి మించి గడంచినట్టి బల్।
వాఁడితఁ బంపునింపుడగె వారడిఁ గ్రొత్తడి పెంపుముందఱన్॥168

కం॥ పెనిమిటియు సతము వేల్పని। తనమది వాసేఁ తలంచుఁ దన రెడినవ
లా। గొను నేయంకిలి మనచే। సినబూమెల, వెరవొకండు సెప్పెద
నైనన్॥ 169

మ॥ చెలి పేరీలువుఁ జేసి నా పనుపు గాసిన్ వీఁడు లోఁగండునీ।
యలవున్ బేరిమి వీరలిర్వురెడబాయన్ జేయుమన్నన్ ఱేఁ।
డలఁతిన్ స్రుక్కిదిటంబు దక్కి వెతలాయన్ బొక్కి పట్టంతన।
క్కిలివోనిక్క మడంచు నంతదనుకన్ గెల్పొంద మెంతేనియున్॥
170

క॥ అని వాక్రుచ్చి మొఱంగినఁ। బని విని యవ్వడు గఁడలఁత వాటిల్లినలా।
గునఁ గొంతనడచి తేనిన్। గనినోరాలుకొని వచ్చెఁ గ్రమ్మఱ నాకున్॥
171

క॥ వడిఁ జనియిందే యెడనేన్। బడియనొకండర సిదప్పిఁ బాపుకొనన్నీ।
ర్పుడి సెఁడు దెమ్మన, దొరసన, । వడుగఁడు చంద్రమతికపుడు వాకొ
నెనిట్లులన్॥ 172

క॥ తల్లీ యీఁటువు గలపే। రిల్లాలవు గానఁ బేర్చియేర్చెడు చిచ్చున్। జ
ల్లార్చినన్నుఁ బ్రోచితి। వెల్లివిరి సెనీదు పాటివిరివిజ గానన్॥ 173

క॥ ఆరంజోతియు, నుడిసిం। గారియు, ననసూయ, పనఁటికానుపు
చెలియున్। దూరుపుమాఁడెపుదొరదే। వేరియుఁబురడింపఁగల
రె పేరిమినిన్నున్॥ 174

గీ॥ అగ్గిఁద్రెళ్ళనీకయర్థిలిఁదోలినన్ను। మంచినట్టినీదుమంచిమదిని। మ
ఱవనమ్మనీకుమఱు మేలొనర్పఁగా। నెంచియితవొకండు నెఱుఁ
గఁబఱతు॥ 175

సీ॥ పేర్చియాఁరంజోతి పెనిమిటి వెఱగొల్పఁదబుసొనర్చికరంబుఁబ్రబ
లువాఁడు। తీవంచ మోములదిట్టకట్టుడిగించి, జగము రెట్టించినతె
గువవాఁడు। వినకున్న తనకొమాళ్ళ నెయగ్గిపాలదిండుగైకుండదా సె
పియించినట్టి వాఁడు। తిగకొట్టికలఁగాల్పఁదగునాఁటిముకరంటికెం
టంబేరలుకనుగన్నవాఁడు। నరగజగములఁదలఁకింపఁజాలువాఁ
డు। గాధికొమరుండుమఱినీవు కారుచిచ్చు। దఱిసినట్టులనజ్జడదారి
కనలుఁగడవనేర్తువె తల్లిచీకాకువడక॥ 176

చ॥ మనమెఱుఁగంగనాఁడురుసిమన్నియచీరిమునీడయేటికీ।
యనువున వేఁదుత్రైయడుములం దెదు, రాచఱికంబుమాటవా।
సినిదొలినీయకొంటిమఱి సేయఁగఁగాదనిపలుకు, నీకుహా।
యినిముసుకర్మినిత్తుననఁడే, యటులాడఁగరాదెమున్ననన్॥ 177

క॥ ఒల్లఁడుచెప్పిన నేలిక। వల్లడికెదు రెకుకఁగానివలనిదియనితా।
నుల్లమునఁదలఁపఁడకటా। తల్లినిన్నేమిచేయఁదలఁచినవాఁడో 178

క॥ ఎఱుఁగనివానిఁదరంబగు। నెఱిఁగింపఁగ, దరముమఱియునెఱిఁ
గినవానిన్। గుఱినెఱిఁగింపఁగ, నెఱిఁగియు। నెఱుఁగని మొఱకు
నకుఁదెల్ప నేరికిఁదరమా॥ 179

గీ॥ ఎఱుఁగమే గాలిక్రాఁచాపఁ నెత్తఁగాదె। కలనుదరిఁ జేరుఁబదిలమై తె
లిసి తెలిసి। మొదరి మెచ్చులకొకయింతయుమటువ్రూన। బట్టుని
ల్చునెతుదకుఁ జేడ్పాటుగాక॥ 180

క॥ నొగులువడజిగురుగండ్లన్। దగిలినపులుఁగట్లతేనిదవిలివితానీ। వ
గ్గుడువడవలసె నెన్నఁడు। వగఁగాననిదాన పీవువలఁతిరొపుడ
మిన్॥ 181

ఉ॥ ఈవయినన్ దలంచివినుమీ, వెడయేలిక వెంటనంటియే।
లా, వెతలందియియ్యడవి నాఁకలిదప్పుల నెండవానలన్।
వావిరిఁదోఁగివచ్చెదవు, పట్టినిదోడ్కొని ప్రోలుసేరరా।
దా, వలదంచుఁబోఁబనుపు నా? మిముగాధికొమారుఁడస్మరో॥ 182

క॥ అప్పింతకుఁదీఱమనుడి। దప్పను దాననుచుఁదలముదప్పినపట్టున్।
మెప్పనకోముప్పనకో। చొప్పెఱుఁగక తేఁడువ్రానెఁ జొరవత
నానన్॥ 183

చ॥ గడువెడలంగవచ్చెడి, నిఁగన్ బదినాళ్లెడగల్గు, నింతకే।
ర్పడనొకగవ్వకాసుఁగనుపట్టదు మీకడ, గాధిపట్టిదాఁ।
ఁగడువడివచ్చియప్పనకుఁగస్తియొనర్చిననేమి సెప్పనో।
యొడయఁడు, దావినండకటయారకయాఱడి బ్రుంగనెంచెడిన్॥
184

క॥ తానింతకుమిమునమ్మడు। వోనిచ్చిపసిండిసీయమొన సెనొకంటే।
తానుజెడిమిమ్ముఁజెఱపఁగ। బూనెడినా వెంటరమ్ము ప్రోల్ సేరం
గన్॥ 185

క॥ వడినరిగి తబిసికాళ్ళనొ। కడుపునొపట్టుకొనినీకుఁగ్రామొకిడిసి।
బుడతకుఁబట్టముగట్టఁగ। నెడరెంచెదనింకనూరికే తెమ్మనుడున్ 186

క॥ ఔరా వెక్కురువడుగా। కారానితలంపులెత్తికారించెదన। న్నా
రికిరమ్మనిమఱినా। గారవపున్ మగనివిడిచికారడవిఁగటా॥ 187

సీ॥ మగనిపైఁగూరిమిమానిచేడ్పడునదికలికిగాదది పాడుటూలికిగా
ని। పెనిమిటిపైబాళిగనకపీడ్వడునదిగోలగాదదిజముకోలగాని।
మనువునఁగొన్నవానిని మేలుపడనదికొమ్మగాదదిపెనురిమ్మగాని।
చేపట్టువానిమచ్చికద్రెళ్ళమనునదినాగగాదదిజగఙాఁగగాని।య
ట్రివెలఁదుక గాన్పించునరుపుబరువు। చేయునెయ్యంబుకయ్యంబు
చేఁతరోఁత। పన్నుకొలుపులుపలుపులుబత్తిమిత్తి। యదియుజగము
నన్నొకర్ యిల్లాలెతలఁప॥ 188

క॥ పడఁతికిమగండెచెలువము। తోడపున్ జుట్టంబువేల్పుఁదోడున్ గడ
కే। ద్దడయునుదానేగదయో। వెడపాఱుఁడనీదునుడులువినవె
కన్ సమా। 198

క॥ నెలలేనిరేయిపోలిక,। వెలుఁగులయెకిమీఁదుగానుపింపనిపగలున్।
బలె, దివ్వెలేనిమాడుగు। పొలతుక, గదమగనిబాయుపొలఁతుకబ్ర
తుకున్॥ 190

క॥ నేర్చితివిపెక్కు, రుసికిన్। గూర్చినమెఱకరివి, నీవుక్రొత్తడిపెం
పున్। గూర్చిమెఱుంగకకఱతలఁ। దార్చెదవాయిటులఁబలికితల
ఁపకపాడిన్॥ 191

క॥ పలాజన్నెలు, తేగము। లేలా, కతలేల, నుంకులేలా, క్రుంకు। ళ్ళే
లా,యేలానోములు,।హా లెముఁదనమగఁడెవేలుపనుపైదలికిన్ 192

సీ॥ అగ్గిసాకిరిగఁగేలందినచెలువుండు పడఁతికిముంగొంగుపసిఁడిగా
డె। తొలినుఱ్ఱెలగాఁగఁదోడుగొన్నవలంతిముగుడకుఁడెఱగం
టివెుదవుగాడె। నెలప్రొద్దుతెఱుఁగఁదన్వలచినయొడయఁడునె

లంతకుఁదలఁపు మానికము గాదె। పెద్దలారయఁ దన్నుఁ బెండ్లియా
డిన ప్రోడమగువకునఱచేతిముగితి గాదె। చిగురుబోఁడికిఁ గనఁదన
మగని కంటె। నెక్కుడగు వేల్పు గలఁడె యెందేని దలఁప। నతని బాసి
నయిల్లాలికరయ నెల్ల। జగములుండియు లేనియప్పగిద గాదె॥ 193

సీ॥ కాటిగస్తెల్ల నా కోటపట్లయ్యెను బెనిమిటిదండ నేదనరఁ జేసి। గం
డుమెకాలెల్ల దండు గుఱ్ఱాలయ్యె నోడయని నేఁ బాయకుంటఁ జేసి।
పులుల దొందడులెల్ల చెలుల సందడులయ్యెఁ జెలువునికడ నేను నిలు
టఁ జేసి। యేఁచు నోవడులెల్ల బ్రోచు మేవడులయ్యె మగని వెన్నంటి
నేమనుటఁ జేసి। యొగ్గులెల్లను నాకిట లగ్గులయ్యెఁ। గాంచితివి నీవ
ముం జేతికడియమునకు। నద్దమారయవలెనె నా యొద్దనిట్టి। సుద్దు
లాడకుమపి పాడిచొప్పుగావు॥ 194

క॥ మఱియు హరిశ్చంద్రునిద। బ్బఱి చేయఁదలంచియుపమఁబన్నెద
వీవా। తెఱగంట్లు గాధిపట్టియు। నఱలెన్నేఁ గుడుపబొంకునా? దొ
రకలనే॥ 195

గీ॥ ఇటులనిడుగడదోఁపఁగా నెఱుఁగఁబలుకు। చంద్రమతిఁ గాంచి
యామెనిచ్చలపుఁ జేర్మి। కరిదివడియింకనో రెత్తుటరువుగాద। టం
చుమది నెంచి మఱియు నాయన్నుఁ గూర్చి॥ 196

గీ॥ వారివారి నేత్త్రి వ్రాలదెట్లుండునో। యట్లుగాక మానదస్మనీకు। ను
డువఁ జాలఁగరముఁ బడలితి నింకయు। రాఁడు తేఁడు నీరు దేఁడు
నేఁడు॥ 197

గీ॥ అనుచు లేని విన్నఁదనము దోఁపగనుండ। నంతలోన లోయలరసి
తేఁడు। నీరుదెచ్చి తడఁపు దారికిఁ ద్రాపి ప్రో। యాలుఁ గాంచి చనుచు
నని యెనిట్లు॥ 198

ఉ॥ పొలఁతీముందిఁకమూఁడుకోసులరుగన్ బొల్పారముక్కంటికిన్।
నెలవై, సింగపుటెక్కరింతచెలికిన్గీమై, నిరాబార్లకున్।
వలనై, పున్నెపునిట్టయై, ముకితికిన్ వాటంపుఁగాణాచియై,।
వెలయున్ గాశియనంగఁబ్రోలచటికిన్ వేవేగఁబోవందగున్।199

గీ॥ అచ్చటికిఁబోయితగు తెఱంగరసితబిసి।యప్పుఁడీర్చ్చదమనితనయ
నుఁగుఁబట్టి। మూఁపుపైఁబెట్టుకొని వెంటముగుదఁజెట్టఁ। బట్టికొ
నితేఁడుసనఁగొంతవడికిముందు॥ 200

సీ॥ తెలివాఁకనీరాడుచెలులమైనును తావిగిలుబాడు తెమ్మెరలలరవీవ।
విన్నంటుతిగకంటివేల్పుకోవెలలపైఁకల్పపైఁడిసి గరముల్గానుపిం
ప। తెఱగంటిదొరక్రిందదిగఁగప్పజామెట్లుఁ బొనరించిరనవేల్మి
పావలుదోఁపఁ। దెరువరులకుసేదఁదీర్చ్చదమను సైగదెలుపునా
నూఁగుమ్రాఁకులుచెలంగఁ। గనులపండువుదోఁపఁగాఁగనుచుఁజ
నుచు। నాడకాడకుడగ్గఱీయల్లనల్లఁ। గాశిఁజేరిరితేఁడునుగ్మలియు
లోహి। తుండువడుగఁడునక్షత్రకుండునంత॥ 201

క॥ అనిమారకం డేయుఁడుచ। కనిమాటలవిన్నమానికపుమనుమ
నికిన్। విని చిననవ్వలికతయున్। వినిపింపుమటంచుఁదన్నువేవేఁ
డుటయున్॥ 202

శా॥ కొండల్ పిండియొనర్పఁగాఁదొడరునుక్షున్ గల్గుతోల్వేల్పులన్
దుండింపన్ మఱివారియాడలలఁదోడ్తోడుల్పఁగన్ వెండియేఁ।
చండీకోఁగడుబల్మిమీఱిమగఁడాసత్తైనెఱాయెత్తుమై।
గండున్వాంచినతోరపున్ గుదియడాకైఁదాల్చు పెన్వేలుపా॥ 203

క॥ తొలిప్రాప, మినుకు తెకఁలి। చలమడఁచిన చేఁప, బాముసంద్రపుఁ
దేపా। లలిముగితిదాప, సోఁకుల। వెలువఱచినతూప, కాప, వ్రే
పసిపాపా॥ 204

మాలినీ॥ సిరిపడఁతిబోజుంగా, చేవరాకాసిగొంగా।
బిరుదులతలకట్టా, పేర్చుపెంద్రోవపట్టా।
ఉరుగొనములప్రోవా, యొప్పుపెన్గాత్మిరావా।
వరవుగరుడిరౌతా, వ్రాతపెన్వేల్పుతాతా॥ 205

గద్య॥ ఇదిశ్రీనీలకంఠేశ్వరాభిధ పరమేశ్వరవరప్రసాద సంభూతస
కలకలాకుశలకుల్లాలకులపారావారకళానిధి మండలమండ
నాయమానోర్వీ మండలాఖండ సత్కీర్తివిభవమండితగుం
డయశ్రేష్ఠినామార్యకులసంజాత శ్రీమద్వైష్ణవసిద్ధాంతోద్ధా
రకాద్దంకి తిరుమలతాతాచార్యవర్య శిష్యప్రశిష్య వట్టివేళ్ళ
గోత్రోద్భవఅయ్యాన కోటతిరుమలశ్రేష్ఠితనూభవ ఆంగ్లేయ
భైషజ్యకర్మచాతురీధారేయసరసకవితానికాయవిద్వజ్జనవిధే
యపార్థసారథిశ్రేష్ఠి నామధేయ ప్రణీతంబైన శుద్ధాంధ్రనిర్వ
చనకావ్యంబును సత్యవిజయనామాంకితంబునునగు హరి
శ్చంద్రోపాఖ్యానంబునందు తృతీయాశ్వాసము.

శ్రీ

చతుర్థాశ్వాసము

క॥ సిరివెంటనంటజగము। బ్బురపడఁదబుసులును వేలుపులుబలుగుము
లై। పరుగిడఁగవచ్చి మొసలిన్। బొరిగొనియేనుంగుమిన్నఁ బ్రో
చినవేల్పా॥ 1

క॥ వినువాఁకయలలరవళికిఁ। బనుపడుక్రొన్నెలుఁగునుమలపన్నిక వె
లయన్। వినిచెమ్మకండునికొడుకి। య్యనువుననాగొంతిచూలిక
వ్వలికతయున్॥ 2

తే॥ గీ॥ అటులనక్షత్రకుఁడులోహితాస్యుఁడనుఁగు। ఁజంద్రమతియు
నుమతిహరిశ్చంద్రుఁడంత। వేడ్కఁబెనుమసనముఁజొచ్చివి
న్నవాఁకఁ। బొడగనఁగఁడాసియొక్కలిఁగడచిమోల॥ 3

సీ॥ కెందమ్ములజ్జలైకీలూఁన నేనుంగుతొండముల్ కుదురగుతొడలు
గాఁగ। నిసుకదిన్నియలుజానెసఁగుపిఱుందులై పొదలంగనుడి
గుంతబొడ్డుగాఁగ। తరఁగలమొత్తంబుతఱులై తలిర్చఁగనలతీవె
నాఁచునూఁగారుగాఁగ। జక్కవల్బలితంపుఁజన్నులై యొప్పఁగఁ
దొరంపుఁదూండ్లుకేల్దోయిగాఁగ। వెల్లదమ్మిమొగంబయి వెలయ
మీలు। కన్నులుగమీఱియెలనాఁగకరణిమెలఁగు। చదలుపఱతనుగని
హరిశ్చంద్రుఁడలరి। కేలుదమ్ములుమొగిచియిట్లోలిఁబొగడె॥ 4

ఉ॥ ముమ్మొనవాలుదాల్పుదొరముద్దుపడంతుక, ముజ్జగంపుమే।
ల్దిరిస్మరి, పక్కరౌతుబొటవేలినిగారపుబిడ్డ, ఘంటలేఁ।
గొమ్మబెడంగుపైఁట, సిరిఁగొల్పెడిక్రొత్తడిమేలుబంతి, మా।
యమ్మజొహారొనర్తుఁగడునర్మిలిఁబ్రోవఁగదమ్మమమ్ములన్॥ 5

తే॥ గీ॥ అమ్మనీచల్లదనమునవలరికాదె। బేసికను వేల్పునీర్వామిఁబెల్లు
సెకలఁ। గొఱలినవిసంపుటగ్గినిఁగ్రోలిమనుట। మేలుగొనముల
ప్రోకయోమిన్నువాఁక॥ 6

తే॥ గీ॥ తల్లినినుబేరుకొనినయంతట నెకొలలు। వడిఁబటాపంచలౌనిం
కఁబోడగనంగ। ఁగలుగుబాగెముటుండనీకడుపుఁజొచ్చు। వా
రికెంతయుఁబున్నెమువారిగాదె॥ 7

క॥ అనివారామువ్యేటన్।మునుకలునొనరించిబత్తిమునుకొనఁగజగం
బునకెల్లవలఁతి వేల్పగు। వినుసిగదొరగుడినిజూచు వేడుకపడుచున్। 8

సీ॥ ఒకెఱడఁజౌవంచయకఱరంబులవేల్పు నెంచిలోననెసంతసిం
చువారి। నొకచాయమువ్చిచ్చుసెకలఁగూర్చొనిపట్టురెకొఱనఁ
దబమొనరించువారి। నొకపజ్జనెజిమోనమొలయఁగన్నెఱమో
డ్చియొఱుసువలోచూడిఱనెసఁగువారి। నొండెడరుదురాకదండ
లఁద్రిప్పుచుమినువెల్లిదాల్పుఁబేరొఱనెడువారి। నొకఱకడఁబ్రొ
ద్దుపైఁజూడిఱఁజకఱనిలిపి। జోతలిడువారివేఱొకఱచోటవినికి।
యొదవఁబున్నెంపుఁబొత్తముల్ చమువువారిఁ। గనుచువారలు
గాశియుకఱళముఁబట్టి॥ 9

సీ॥ చిఱుతజవ్వనపుమైచెలువొప్ప, మొలముంజిదొట్టఁగ్రొమ్మడిపిరిచు
ట్టుఁజుట్టి। జన్నిగట్టుబెడంగుజగతేజుగాస్పింపముపొప్పఁగుజందియ
ములనమర్చి। జింకకళాసముల్ చేర్చికేల్దమ్ముల, వడుగుకోలలఁజి
ట్టితడుపులంది। పదటుక్రొందెలిబూదిపట్టెలునెమ్మేనసొబగొప్పఁ
గాఁబిల్లజుట్టులొలయ। నొజ్జలాగినేర్పఁబనసలనజ్జములను। బ్రాఁ
తమినుపలఁదవిలికవళ్ళువొక। యొసఁగఁతకుఁగవస్పారములఁజకఱ
నెఱిఁగి। నుడువువడువులఁబోడగనివెడలిముందు॥ 10

సీ॥ ఏకరాలఁగోరాడు నేనుంగులనుజూచి పొడవుతేరులకన్నిఁదడవుఁ
బొగడి। సాహిణంబులఁబెక్కుజక్కులఁగనుఁగొని సూయాణ
ఫుందండుచోట్లఁగడచి। తెలివాఁకతోఁబుట్టువులవాడలనుదాఁటి
బచ్చుబాజాఱులపఱుపుఁగాంచి। రాచయుప్పరిగలరవణమేల్ పరి
కించి పాఱులనగ్నిండ్లబంతికలరి॥ నింగిముట్టెడుగుళ్ళయలంగము
లను। గనుచునాహరిశ్చంద్రుఁడుగననెలంత। చంద్రమతిఁగనుంగొ
ని కంటెజగములందు। నెందుఁబేరొక్కన్నయీప్రోలి చందమి
పుడు॥ 11

సీ॥ ఎన్నఁడేవ్వీన్నెంపుటేటనీరాడని చెన్నంటితలఁదాల్చుమిన్నవాఁ
క। బిచ్చంబుచేఁబ్రొద్దుఁబుచ్చెడి నిఱుపేదనిచ్చనచ్చికమించుద
చ్చిసిరుల। ఁబూవుఁబోఁడులచెంతఁబోవనొల్లనిపేడిసామేనఁదా
ల్చులేలేమనెపుడు। ఁగఱకువాఁతెనవాలుకైదు వఁగనియక్కుఁబం
గముమ్మోనవాలుఁబట్టనేర్చు॥ ముఱికినెమ్మేనువాఁడయ్యు వెలుఁగుఁ
గొల్పుఁ। దెలిపొలరంగులమించుదెలివిలేని। మెచుకయయ్యు
నురుసులకుఁజమవునేర్పు। మించియివ్వీటమేనుజ్జగించెనేని॥ 12

క॥ అనిమఱియుమఱియునవ్వీ। టనుగలపజపెంపుఁదనమిటారికినుడు
వఁ। వినివడుగుహరిశ్చంద్రుని। గనుచుబళ్లాయంచుగేలిగమరఁ
గనఁగుచుఁ॥ 13

సీ॥ ఎప్పుడాలినిదలకెక్కించుకొనువారు. చెనసియాళ్ళనుబాదుసే
యువారు। బిడ్డనిచ్చినమామబిలుకుమార్చెడువారు చేసెడిజన్నం
బుఁజెఱచువారు। జన్నిగట్టన్ననోచంపఁజూచెడువారు బికిరంపు
బ్రదిమిచేఁజేర్చువారు। బలికిమిట్టయనిల్వనెలవుగ్గాంచి నవారు
పినమానిమనుగడవిసవువారు। దిస్పమొలవారునయ్యెఁపుఁదెగల

వారు। వేఁడిచూడ్కులచేవిజ్ఞపీగువారు। నగుదురిటఁ డెల్సువార
న్ననందుఁదలఁపు। నరసినగిఱేఁడుతనకూర్మియతివఁగూర్చి॥ 14

సీ॥ కొండలూఁకున్మడిబెండులై దొర్లవావిరి నేడుగాడ్పులుపీచెనేని। సంద్రంబులింకనజ్జమునయ్యె యీరాఱురూపులబేరెండఁజూపె నేని। నింగిఁగారొక్కనియొక్కనెగ్గడంబున మొయిళ్ళులైయేఁడు లుజడిఁగొట్టె నేని। ముజ్జగంబులనీళ్ళముంపఁగడళ్ళేడు వల్లడిగొన మీఁదవచ్చెనేని॥ గడకుజగములఁద్రుంగింపఁగడఁగునాఁటి। నలువ మాఱుపులెన్నియేఁగలిగెనేని। వణఁకదెంతయుఁదనుకదుమనుకువ జమ। చేటుఁదారొక్కనదీ్రోలుచిగురుబోఁడి॥ 15

క॥ వెలఁదీయిప్పీటికడనె। వెలసెడివెలివాఁడకొలపు వేఁదుఱుతోనే। దలమొందఁడించుకయునల। వెలియేనుఁగుమావటీఁడువిను పున్నెమునన్॥ 16

సీ॥ పడ్డలిమ్యేడవేల్పు గిడ్డలనెలిబెట్టుమోకలిచ్చుటఁదెల్ల ద్రమాఁకుతెన్నఁ। గుంటలిచ్చుటమింటినింటలలోఁగొనుతాలిందుఁదలఁపురా తాలఁగేరు। గుట్టలిచ్చుటవెండిగట్టులఁగడనెట్టు మేడలీకడజేజెవీడు లరయు। మానుసుల్ తెఱగంట్లబానిసలుగఁగొంద్రునిలువుగొంటి టిముత్తివిలువగంట। చెలియయిప్పెనుమనసంపుఁజెలువొకింత। నె న్నఁగాజేజెదొరయొజ్జకేనినలువ। కేనివేవోళ్ళఁగలచిల్వకేనిఁదర మె। యనిహరిశ్చంద్రుఁడెఱిఁగించు చవలఁజనుచు॥ 17

సీ॥ నలుదువారంబులనరగతమ్మెటలబన్గిమిదిమిద్రమ్మోఁతలతెవసెలంగ। నెడనెడలోఁని దద్దడములగంటలగలుగల్లుసద్దింతగ్రందిలంగ। రవ ళించుపచ్చతోరణములగరగరవీనులకొక్కింతవిందుసేయ। సార మేఱుపడఁగఁబూజరులువల్లెడుతొంటిపలుకులకలకలబ్రామికొ

నఁగ। బత్తులటఁగప్పురంపునివాళులీయ। వెలయుముకఱంటికోవె
లనలరఁజొచ్చి। యందునవ్వేల్పుపొడగాన్పునందఁదాను। జెలి
యుఁగొమరుండుదఱియలోపలికినేగి॥ 18

సీ॥ బుత్తిముత్తులప్రోవమిత్తిమొత్తిన చేవగలజాణసంద ప్రెకఱణపు
గాణ। తలనొప్పవెలిజాలుమొలఁగప్పఁబులితోలుఁగలదంటతబు
సులకలిమిపంట। మేనఁబాములుప్రేలఁదోనగాములు గ్రాలఁబొద
లుజాబిలిదాల్పమొదలివేల్ప। కప్పుకైదువతేఁడ మెప్పుకైదువ
ప్రోడమరుగొంగగట్టుమోపరియనుంగ। గౌరురాకాసిమొడయ
నికానివాఁడ। నివ్వటిలులిబ్బియేలికనేస్తకాఁడ। కడిఁదివేలుపుద
ళవాయిఁగన్నవాఁడ। చెన్నుమడికాసుగట్టురామన్నకాఁడ॥ 19

శుద్ధనిరోష్ఠ్య సీసము॥ తిగకంటిసెగఁజిలఱ్ఱతేజిజాణనడంచినట్టికిరి
తిఁగన్నదిట్టరాయ। తానరకఱ్ఱసిడింగరినియానతినింటలెంకవై
కాచినజింకదారి। తనకంటెలాఁతిలేఁడని హెచ్చియెనసినతాఁ
ఁతజెండాడినడండిదంట। తెఱగంటిదాఁటెల్లయెఱఁగఁగ్రచ్చ
ఱనాఁచికడలిచేఁదానినకడిఁదిజెట్టి। తనియనెచ్చెలికాయకన్దర
టకలరి। ఎన్నికఁగడానితిట్టలనిచ్చినట్టి। జేజెతెలిగడ్డయేత్తెఱ
చేగకాఁడ। సిరిదలిర్చెడిజకఱరచెలిగలాఁడ॥ 20

మదనవిలసితము॥ మలకొమరితకుఁ। వెలయఁగనెఱుకఁ। దెలియఁ
గఁబలుకఁ। గలిగినవలఁతి॥ 21

కుసుమవిచిత్ర వృత్తము॥ నుచుటనునిప్పాల్ నుసుమునఁగ్రాలఁ। బొద్ద
లినచేవఁ బులితోలివేల్పుఁ। సదముదమొప్పఁగలిపికరంబా।
మిడిపసింతోలుఁ మొలగలవేల్పా॥ 22

కందగర్భితమణిగణనికరము॥ సిడుపలతోడవులనెఱిఁగొని పెడక్రొం
బెడిదపుటడిదముపిడికిటనడరన్। దొడరుచుఁగడిమినిముడుకలఁ
బడవన్। బడఁజెడఁగెడపినవడిగలబిరుదా॥ 23

తోదకవృత్తము॥ మసనముకూరిమిమన్నెముగాఁగన్। బసుమముమై
కలపంబయిక్రాలన్। పసమఱుతన్నగవీఁకఁదనర్పన్। బసవ
హయమాపయిఁబన్నెడువేల్పా॥ 24

అలసగతివృత్తము॥ తొలినలువఁగోరి నెఱి.దోరమగు మెప్పల్। గలు
గఁగనికావరముఁగాంచి తెఱఁగంట్లన్। సొలయనలయించునల
సోఁకు తెగఁబోరన్। వెలసిమడియించితివివేల్ప నెలదాల్పా॥25

దండకము॥ ఓమేటివేల్పా, జగాజింకదాల్పా, నెఱామేలుచాల్పా
కరంబొప్పఁగా నేఁడు నిర్పేదకున్ మ్రోలఁబెన్లిబ్బిప్రోవబ్బుచం
దంబునన్ నేనునీప్రాపునంజేరఁగంటిన్, రువారంబునన్ మే
లుసైకొంటి, ఁబున్నెంబునన్ మంటి, ముక్రంటి, యీవేగదాము
జ్జగంబెల్లఁబుట్టింపఁగాఁ గూర్మిరెట్టింపఁగా నల్లిగిట్టింపఁగాఁగల్లు
మన్నీఁడవయ్యా, నిరాబారిజియ్యా, పురాయించినీహజ్జకెంద
మ్ములన్ వెండినీమిన్నుజుట్టుంగనుంగోఁదలంపొంది మున్నోలివె
న్నుండునున్ దమ్మికున్నుండునున్ బన్నిదంబెన్నియీరేడుపట్లన్
గడున్ రోసితారెంమనన్ గానకేపీడరే, యోడరే, పట్టు, పు
న్నెంపునిట్టా, కొలల్ నెట్టుదిట్టా, సుకంబిచ్చుపట్టా, తొలిన్ జే
రినైబల్మిరోకల్మియున్ జెందఁగాఁగోరి, రేద్రిమ్మరుల్ మీఱి, రా
యంచవార్వంపుపజ్జీరునిన్ గూర్చి. డెందంబునున్ జేర్చి, లో
చూపునున్ దార్చి, వేవేనవేలేండ్లుదట్టంపుఁగాటిన్ దిరంబైనజో
గంబుఁగావించి బల్మెప్పులన్ గాంచి సోలంబునన్ మించి, వేగం

టివేరంపుఁబంచాణపున్ జాణచేనంతముఁబ్రోలుఁగట్టించియందుం
డియవ్వారిఁగ్రొవ్వ్యానిజేజేలపైఁగూడిదండెత్తుటో, చిల్వారాజే
నిపైదాడిసాగించుటో, మూలవజ్రీలపైఁబూని సూదియాణమున్
బంపుటో, జోగిసింగంబులన్ గాంచికొటెంచి పెన్రాయిడిన్
బెట్టుటో, సాములంబట్టుటో, పేదలంగొట్టుటో, ముజ్జగంబిట్లు
పాలార్పపైరింపమిన్ వేల్పులున్ బాసవాల్యాఁకలున్ బీతిఁబం
కించినిన్గాంచి తారెల్లదాక్షాసిరాపాజు చేఁబడ్డపాట్లన్నియున్
విన్నవించంగనవ్వారియాత్రంబులన్ బాపఁగానెంచి, తోరం
పుబీరంబునన్ మించి, యొలిన్ జగంబొండుపెన్బండిపై, ప్రొద్దు
రేఁగుఱ్ఱముల్ గాడిగాండ్లై, వడిన్ బ్రాఁతమినుఁల్ దువాళించు
వార్వంబులై, నల్వతేర్గోలువాఁడై, లలిన్ జన్నపున్ దిండ్లుదండై,
తలిర్పంచురంబున్ గరంబొప్పఁగాఁజేసి, మేటిల్లిఁగాఁబకిఁ
రారౌతుఁబేరమ్ముగాఁగూర్చి, వేదూసియత్తుల్వ తొల్వేల్పులన్
ద్రుంచవా, నించవా వేడఁ నీముజ్జగంబంచు, విన్జుట్టుఱేఁడా, సి
గుల్ పెట్టుఁబ్రోడా, తొలిన్ సోఁకులున్ వేల్పులున్ జేరి మున్నీరు
ఁద్రచ్చంజగంబబ్రమున్ జెందమిన్నన్నునొకుఁమ్మడిన్ నాకుచున్
గాల్పఁగావచ్చునాపాలసంద్రంపుఁజేఁదంత నోఁరూరఁగాఁబీల్చ
వాఁన్రింగ కద్దానితొల్మాలప్రోలేలురాదిట్ట జాసౌరునందంబుఁ
గాన్పింపఁ గైసేఁతగాఁగుత్తికన్ దాల్చవా, గట్టురావిల్లుకాఁడా,
యనిన్ మెప్పులన్ గన్నవాఁడా, దిటంబొప్పఁగానెప్పుడున్ గొల్చి
నీబత్తుఁడై మించుబల్జోగిరాపట్టినిన్ బట్టిరాపెట్టి మిట్టాడుమ
త్తిల్లుమిత్తిన్ వడిన్ మొత్తవా, గిత్తరారౌత, నేనేకదామెల్ల
ఁబుట్టింపఁగాఁగల్గు దిట్టండనంచెంచి పేరామికన్ మీఱనేకారు

బంగారపుంబొజ్జసర్దారినిన్ బుత్తెంచెండాడవా, పెక్కుఱింబొ
ప్పఁగా నాడవా, పాడవా, చెట్టలన్ జీరిఫ్రాగిట్టలందాల్చి పైడా
యురాచిలుకతేజీమనేదారినీ కంటిమంటంబొరిన్ దేర్పవా, యే
నుంగురా కాసివానిందలంకించిపోకార్పవా, సేమమున్ గూర్ప
వా, సామి, జన్నంపుసూడా, నినున్ జిల్వఱేఁడల్లజేజేలపెన్నొజ్జ
యున్ నల్వఫ్రాబోణియున్ దిన్నఁగా నెంచియగ్గింపఁగాఁజాలరిం
కేవితం బొప్ప నే నేర్తు, మువ్వేల్పువేల్పా, జొహారుల్ జొహా
రుల్ జొహారుల్ గడున్॥ 26

సీ॥ బొమ్మయబ్బురమొప్ప నిమ్ముగాఁ బలుకులజాణయై ప్రబలినచందమ
రయ। వఱలియుప్పరవీది వాఁడువింతగఁ ఠీవివేల్పులఱేఁడైనవిత
ముఁదలఁప। కాయకన్నొక్కనటియక్కజమొప్ప నెన్నికఁ బెనులిబ్బ
లందిపెత్తనముఁగంట। వేసాలమారి తా వెఱఁగొప్పఁగా నొక్క వె
లిదీవిరాకత్తినలరుటెన్న॥ స్ధిదుకనికరపుంజూడిక్కఁ గాదెమజీ
యుఁ। గొండబెండుగబెండునుగొండగాఁగఁ। జేయఁగలిగిననేర్పు
నుజేవఁగన్న। వాఁడవెంతయుముమ్మెనవాలుదాల్ప॥ 27

క॥ మెట్టినది వెండికేలం। బట్టినపది పైఁడియనఁగమడికాసుమలన్। బ
ట్టముగనందిబంగరు। గట్టున్ విలుగాఁగఁగేలఁగలిగితివనుచున్॥ 28

సీ॥ జగములవెలిఁగింపఁజాలుకన్నుగలానికీ దివ్వెలొకయింతయొక్కు
వగునె। ఫ్రాపజాబిల్లిక్రొంబుప్పంపుదారికీ యలరులుంపమిఁజె
ల్వమలఁతియగునె। దిసమొలతెఱగంటిదిట్టకీముది నేతవలువలేమి
కొకింతవన్నెచెడునె। యడుగంటనట్టిమిన్నడుగు మోపరికీయలం
తీసీరిడమిఁగొఱంతవడునె॥ మెసవనాపోవకాఁకట విసముఁగొ
న్న। వలఁతికీపండ్లుతనివినీఁగలవెయ్యైనఁ। జందనకునూలిపోఁగ
న్నచందమునను। నున్నకొలఁదికిఁబూజింపనుఱవుగాదె॥ 29

క॥ అనిపలుతెఱఁగులఁ గ్రొన్నెల। ననదారిన్ గొలిచి యీఁడునవలయు
ఁగొమరుం। డునునలఁతదీఱదేవళ। ముననించుకతడయవడుగుము
నుకొనుకినుకన్॥ 30

క॥ రావెంచునొడమెఁజేర్పవు। కోవెలఁగనియింటికంటెగుడిపదిల
మునాఁ। దావుకొనిప్రొద్దుగడపఁగ। నేవములేమేమొపలుకనేర్చి
తివరయన్॥ 31

సీ॥ ముయ్యేటనీపూఁటమునిఁగివచ్చి పసిండినొసఁగెదనేనంటివొకఱ
నాఁడు। నెలదాల్పునిప్రొద్దుగొలిచిపలిఱనపలుఱఁదకిఱంతునంటి
వీవొకఱనాఁడు। గట్టుకూఁతునునేఁడుకాంచి యాఁగలయప్పు
రొకఱమెన్నెదనంటివొకఱనాఁడు। నెలకొన్నకడమవేల్పులఁ
జూచియిపుడురోలెకఱచెప్పెదనంటి వొకఱనాఁడు। ఈఁడఈ
పుమాపనియొల్లినేఁడటంచు। నప్పుముప్పనియెఱుఁగక త్రిప్పఁగడఁ
గె। వొరపీనుంగుతోడజాగారమయ్యె। నాకునీవెంటఁబడిసొత్తు।
జేకొనంగ॥ 32

మ॥ గడువున్ దాసెను, గౌశికుండిఁకపయిన్ గాతాళపుంబేరిమిన్।
వడినేతెంచి, పసిండిదండితివె. వేవంబోయురారూకలో।
తడుపుందాల్ప, యటంచునన్నడిగితాదట్టింప, నేనేమొగం।
బిడుకొంచింకయులేదటందు, వినితానేమంచునన్దిట్టునో॥ 33

క॥ నేనీవెంబడివెతలకు। లోనైవచ్చినదిగాక, లుగచెడి, నీకై। నేని
పుడుకౌశికునిబి। ట్టానన్బడిమ్రగ్గవలసె, నారాతుదకున్॥ 34

క॥ తానముఁదబమున్వేలిమి। మానితి, ఁదొలిచదువులెల్లమఱచితి,
సందెల్। పోనయ్యె, నీదువెనుబడి। కాననిసీమలనుదిరిగికాఁటియ
ఁబడుచున్॥ 35

క॥ విడిముడిఁగూర్పవు, లేదని। నుడువవు, కౌశికుఁడునన్నునొప్పించె
డిపో। మ్మిఁడుమని, మీనడుమను నే। నడకొత్తునబడినపోఁకనైతిఁద
లంపన్॥ 36

క॥ అడిగినవిసువకయిదిగో। యొడమెనొసంగుదునటంచు వ్రారకర
యనీ। కడనొకఁగవ్వయునునగ। పడదెమ్మెయిరవడిఁదిగ్చిపంచె
దొనన్నన్॥ 37

సీ॥ గోరఁబోవుపనికిగొడ్డలిఁగొనుచంద। మల్లనాఁడుతబిసిబల్లిదునకుఁ।
బొల్లొకింతనుడువఁబోఁగల్లుదానికి। నింతసేసికొంటివౌటుకమాలి
38

శా॥ ఐనన్ గర్జముమించలేదిపుడు, ఈఁడానాఁడెయప్పంతయున్।
నేనీనేయని, యేదిలేదనుము, నీనేరంబులన్నైఁచివి।
న్నానెంపున్ జడదారికౌశికుఁడుగ్రన్నంజీరినీకేల్పడిన్।
రాణింపన్ సెలవిచ్చు, నీకతనిమేల్ప్రావందఁగాఁగల్గెడున్॥ 39

ఉ॥ నావుడు ఈఁడువలుకఁదగునాతొలినాడినమాటదాఁట, నే।
నేవహినైనఁబాటువడియీకొనఁగల్గినయప్పుఁదీర్తుఁగా।
కీ, వెటేఁగించుమాడికఁబలుకీఁగుమ నే, యదియొక్క పాడియే,।
యోవడుగా, యిఁకన్నెలగనొటిలకిచ్చెద నేఁట ఈపటన్॥ 40

క॥ అన,ముంజదారి, ఈనిం। గని, నీవెతలరసిమేలుగమరఁగనిట్లం। టి
నిగాక, యేలనాకా। పని, కందకు లేనిమురదబచ్చలికేలా॥ 41

క॥ బొంకననిప్రతినదోఁపఁగ। బింకంబులువలికితుదను బేరజమే మో
యుంకించిచేయఁదలఁచెద। వింకన్నుడికారముడిగియిష్మిసొమ్మున్॥
42

తే॥ తడవు వేచితి నిఁక నొకఁ డయుగు నేని। గదల నీ నన్ను నా సొత్తుగడ
నపఱచి। యిచ్చినన్గాని, నీతోడఁ బెచ్చు లేల,। వచ్చునే మంచిమా
టలవలన నప్పు॥ 43

చ॥ అనవుడు ఱేఁడు వల్కె, వడుగా, తొలినుండియు నన్ను నా వెతల్।
గనియు, నొకింతయున్ మదిఁ దలంచక. నేనిపుడీక సొత్తు దాఁ।
పన మొనరించుకొన్నటులఁ బల్కెదు. నిన్నను బ్రాహ్మణుండ నేన్।
జని యొడమెన్ గడించితినె, సైఁచు మొకించుక యిచ్చిపుచ్చెదన్।। 44

గీ॥ అనుడు నీ వెంటఁ దిరుగాడు నాలుబిడ్డ। లెన్న నీ సొత్తుగారె, సొమ్మిఁ
దలంచి। వారిఁ దెగనమ్మి లేకయుండెరి కేని। గురువ యిడియకిఁ ఋను
దీర్చుకొనఁగరాదె॥ 45

గీ॥ వెన్న నిడికొని నేతికి వెదకినట్లు। పిలువఁదగు నాలుబిడ్డలు కలిమి నొద్దఁ
గలిగియును, రోయుచున్ జేత నెలగ లేదఁటంచు, నటమటింపఁగని
ట్టులాడెదవు॥ 46

మ॥ అనినన్ క్షత్రకుఁ డాడినన్ గలఁగుచున్ హాయంచు వేఁదూలి, యే।
మన లేకా దలవ్రాల్చి, వందురుచుఁ గట్టా యెట్టిమాటన్ మదన్।
వినఁ బ్రాలైతినటంచుఁ బేరనరునన్ వెల్వెల్లఁబోఁ, గాంచి చ।
య్యన సేదన్ దగఁ దేర్చి చంద్రమతి నెయ్యంబొప్పఁ దానిట్లనున్॥ 47

గీ॥ నేల నాలుగు చెఱఁగుల నేలిమంతు। గ్రాలఁగన్నట్టి కట్టుపకాసు వీ
వు,। వెండి నెట్టికసీలవు బేలవగుచుఁ। బనవుము వె, నేఁడు తగు సేఁత
బాసియిటుల॥ 48

క॥ గంటిత్తు సైఁచు నాపైఁ। గంటెనయ కుమా నినఁ క్షమువు కాఁడోర్పునె,
తా। నిష్ఠటరమందక, నెమ్మిలి। కంటన్ నీరిడిన వేఁటుకానికిముద్దే॥ 49

క॥ నేఁడీతబిసికొమారుఁడు। పోఁడిమిఁ జెప్పిన తెఱంగు పొందగు వెర
వౌ। ఏఁడా! తన మగనికి దెస। మూఁడినతఱిఁ దోడువడని ముది
తయ దేలా॥ 50

క॥ పోలం జూచిన ఁదమి విడి। యాలనకిటనన్ను నమ్మి; యప్పఁ బసిండిన్।
వాలూరకిడుట తగు, నది। మేలైన తెఱంగుఁ జేయ మేకొనుమను
డున్॥ 51

చ॥ కలికిరొ యేటికిన్ క్లెడఁద గాఁడఁగములుగ్రలఁ బోలు కాఱులన్।
బలికెద, వెందు నేనిఁ దనపైదలి నమ్ముడు బుచ్చు వెట్టియున్।
గలఁడె జగంబునన్, దలఁపఁగన్ విన గూడనిసుద్దులివ్విధం
ట్టాలయఁగ నాడెఁ బోవడుగఁ డొంటమి, నీకును బల్కఁ జెల్లునే॥ 52

చ॥ అలమట నెన్నియేని వెతలందియుఁ దా నెపు డాలుబిడ్డలన్।
జెలిమిని బ్రోచుటొప్పనల సేఁతయటుండఁ, బసారుబండమున్।
బలెనను నమ్మి రోఁబడసి పాలునికిన్ననిపల్క దేటికిన్।
కొలకొడిగట్టఁ జేసెదవు కొమ్మరొ నన్ను దలంప కెంతయున్॥ 53

సీ॥ మగఁడుం గదనుచోఁ గినొగిలి యున్నఁ బడంతిగా కెవ్వరాదటఁ గాం
చువారు। చెలువుండు దెవుల నైఁజిక్కి యున్న నెలంతగా కెవ్వరో
దార్చి కాంచువారు। పెనిమిటి దఱిఁ ద్రోకిక్రపనువుచున్న మడంతి
గా కెవ్వర కక్కఱఁ గాంచువారు। తనుఁ గొన్నవాఁడింత దాఱియు
న్నఁ బొలంతిగా కెవ్వరోపికఁ గాంచువారు। కలిమి లేములఁ బా
యంపు బలిమిముదిమిఁ। గలికిగా కెవ్వర ర్మిలిఁ గాంచువారు। మఱి
యుఁ బెన్నిటిపా మేను తెఱవయనఁగ। నెఱిఁగియును బల్కఁదగవె
నీకిట్లు నేఁడు॥ 54

క॥ కనికరముఁ ద్రోచిపలుఁగులఁ। గనికరముఁ గలఁచికుత్తుకలఁ గోసి

వెసఁగ। మనుగడబుచ్చెడుబోయయు। విననొల్లండికడిందివెడను
డులుచెలీ॥ 55

గీ॥ ఆలినమ్మినకటికపీఁడాయటంచు। నెల్లరునువ్రేలఁజూపింపనిందునం
దు। దూఱుపాల్పడిపదవికిఁదొలఁగికలఁగి। బ్రతుకుటదియొక్క
బ్రతుకెచెప్పుముదీని॥ 56

తే॥ గీ॥ అప్పుఁదీర్పమినికఱంబుదప్పననుచు। మునికితంబందునాడెం
దమునుమఱంత। తలఁకఁజేయకుకడుబెట్టిదములువలికి। మగు
వయనఁజంద్రమతియంతమగనిఁగాంచి॥ 57

తే॥ గీ॥ ఆలిఁబ్రోచుటతగవగునంతకంటె। నాడిబొంకమియొక్కఁడు
పాడివినవె। పుడమిచెలియొండుకల్లరిఁబుచ్చియెట్టి। చెనఁటి
నేనియుఁదాసైఁతుననినపలుకు॥ 58

చ॥ సరగుననాలినమ్మినదొసంగదితానెటులైనఁబ్రాచితం।
బరసితొలంపవచ్చుఁదొలినాడుకొలందికిఁదప్పుదోసమే।
సరబడినేనిఁబాపుకొనఁజాలఁడెఱుంగవెనల్వయంతవాఁ।
డిరవిటలేకపెంపెడలఁడేమనుదానొకకల్లపేరిమిన్॥ 59

క॥ దొరువునకుఁగట్టపసనై। మురువునకెలజవ్వనంపుమురిపెముపస
మే। లరువునకునెఱుకపసనుడి। పరువునకున్నిలువరంబు పస
యెందేనిన్॥ 60

సీ॥ కొమరారునీటిపల్లములునూటికంటెవిరివిఁద్రవ్విన యొక్కవెం
చమేలు। విరివిఁద్రవ్వినవెంచలరయనూటికంటెనడపింపనొక్క
జన్నంబుమేలు। నడపింపఁగలుగుజన్నములునూటికంటె కొల
ముఁబ్రోచెడునొక్కకొడుకుమేలు। మఱియట్టికన్నకొమాళ్ళునూ
ఱ్వరకంటెనిలువరంబగునొక్కపలుకుమేలు॥ సరవినాఱాఱు

వార్వ్యంపుజన్నములను। నిక్కువంబును ద్రాసుననిలిపితూన్ప। బ
రువుచేముల్లుసూపునిబ్బరమువలన। సట్టినిజములంతిగఁజూడనగునె
మఱియు॥ 61

క॥ మనువెనయించెడితఱిఁజెలి। పెనిమిటిసొత్తనుచుఁదెలుపుపెద్దల
పలుకుల్। వినవేయమ్మాయిననుసీ। పనికిఁ వెలకమ్మఁగంటపాడియ
కాదే॥ 62

మ॥ తనమేనెన్నఁదోలందిపెన్మిటికిఁదర్దఁగిషఁదప్పింపఁగాఁ।
జనుటెంచుఁ నెఱపాడిపైదలికినెంచంగానఁబంటింపక।
వ్వానుదీర్పఁ వెరవొప్పవిల్వపడనన్నోనిచ్చియమ్మంగవ।
చ్చినసొమ్మిచ్చిననిల్వకుఁ వెరవుముస్జైకూతెఱిడిఁ వెండియుఁ॥ 63

తే॥ తానొనర్చినపున్నెంబుదక్కమేను। దొరఁగిననునుంగుఁజెలులు
బంధుగులుమఱియు। బ్రతికినన్నాళ్ళు తెన్మనిపడసికుడిచి వెలయు
నీయాలుబిడ్డలు వెంటరారు॥ 64

క॥ వగదెంచినేఁడునాపైఁ। దగులంబెడసేసిపాడితగువరసిననుఁ।
దెగుబడినిడుమనికేల్లవ। మొగిడిచితనువేఁడుకొనెడు ముగుదఁ
గనుచుఁ॥ 65

గీ॥ అల్లనాఁడుకటికన్మైనిన్నునేర్చెడి। కారుచిచ్చుఁజొరఁగఁగదిమినట్టి।
కొడిమెలానికొక్కకడిఁదిచెద్దుంబెయి। త్తలఁపుగొనుటనేఁడుత
లిరుఁబోఁడి॥ 66

క॥ మున్నెబాములనెవ్వరి। కన్నంబెంచితినొయిప్పుడగడందితినే। ని
న్నిమ్మింకముందే।బన్నమువడిమొట్టికొలకుఁబాలౌదునొకో॥76

సీ॥ కలికిమోహర్తుకమేనఁగలపంబులనలందగరిత మోర్తుకచల్వసుర
ట్టిపీవ। పడఁతిమోర్తుకమేనఁదొడవులుగ్గసేయవెలఁదిమోర్తుక

తాపివిరులుముడువ। నెలఁతయోర్తుకకమ్మనెలవత్తులందింపఁగ్రా
ల్గంటియోర్తుబాగాలొసంగ। నువిదయోర్తుమెఱుంగుటుదిరిపా
వలమర్పనండనొకఁ-రితగ్గైదండనీయ। నెన్నికకుమీఱఁజెలులుక
న్నన్నమెలఁగ। నూడిగంబులుసేయఁగ్రొమ్మెడలంచుఁ। జలువనెల
జాలనెలవులఁగలిమినొలసి। నట్టినీవొకఁ-రికివరవగుటయెట్లు॥ 68

సీ॥ చౌరరానిదట్టంపువిరివికారడవులు బోఁటిరో నాకెలదోఁటలయ్యె।
నెరగలినెనయబిక్కైరియఁగాచిన యెండలింతిరో నాకురేయెండల
య్యెఁ।బఱపుగట్లకడిందిపడుకురాపజ్జలుచెలియరో నాకుఁబూసెజ్జ
లయ్యెఁ। బెల్లగిల్లినవేరువెల్లంకికసుగడ్డలు పిదరో నాకుమేలోరెను
య్యె॥ గరితరో నాకుమెకములుకాఁపులయ్యె। నన్నరో నాకుఁగా
ర్పట్టునన్నమయ్యె। నిన్నుఁగవగూడికానలనున్ననాఁడు। అకట
నిన్నెట్లునేఁడుబాయంగనేర్తు॥ 69

చ॥ పరఁగఁబసిండిమేడలబవంతులఁజెంతలరానెలంతలె।
ల్లగుఁదమిఁగొల్వఁగల్మివొదలన్సుకమందిననిన్నుఁగానలన్।
గరువలవెంటఁదెచ్చినదిగాక, తొడింబడఁగారుటగ్గిఁపైఁ।
బరపియుదానితకుఁ-వకుఁబాల్పడితిన్నినునమ్మఁగాఁదుదిన్॥ 70

క॥ వేడబమునితలఁచకనిను। నేఁడొకనికిఁదొత్తుగాఁగనెనరూడ్చి క
టా। రోడకొఁ-ననమ్మఁగన। న్నాడించిననలువనేమి యనఁదగుఁ
బొలఁతీ॥ 71

క॥ అనిపలుతెఱఁగులవగలన్।బనవుహరిశ్చంద్రుఁగాంచివడుగఁడుమి
సులన్। గనరువడియింకయునుసొ। మ్మొనగూర్చెడువెరవుఁదలఁ
పకుండుటయురవే॥ 72

క॥ ఒఱపొప్పఁగల్లపసిఁడికిఁ। గఱకులు మెండనఁగ నీవు కఱటిదనంబున్।
మఱుఁగిడి నిజమేమఱనని। తఱిఁబుచ్చుచు జాఱఁజూచెదవు కద తె
లిసెన్॥ 73

మ॥ ఇఁకనిన్నాఱి విమాట లేటికిటమున్నే యోర్చితిన్ జాలు, నీ।
సకివో నమ్మెదొ లేక నీవె వెలకో జన్ బోదువో, వచ్చిసా।
మ్మొకయింతే నిఁగొ అంతకాకిదుము నీయోదార్పులన్ బ్రొద్దుపు।
చ్చక తేఁడాయని, దట్టిఁబట్టి దొరబాజా తెక్కన్ నెట్టెన్ వడిన్॥ 74

ఊ॥ నెట్టి, కబాయిఁబట్టి చెలినిన్ వెలకమ్ముదువచ్చిరొక్కముల్।
బెట్టుము పెట్టకున్న వెత పెట్టెదఁ దిట్టెదనంచు గట్టినా।
కట్టడిఁ బాఱు బొట్టెనుదిఁ గాడఁగనాడి బజీతు సేయ, న।
ప్పట్టుననున్నవారపుడు పాఱికనుంగొనవచ్చి ముందఱన్॥ 75

సీ॥ తలిరుఁబాయము వాని వలఱేని చెలువ్రాని మొలవోని తేజు చేనొల
యువాని। పఱపు పేరెదవాని బంగారు సింగారముం గేరు మేని
సొబురంగువాని। నిడుదచేతులవాని నెలతీరు వెలజీరు పొలుపారు
నెమ్మోము కలిమివాని। నలువు మీఱినవాని నందంపుఁ జిందంపుఁ
జందంపుఁగుత్తుకఁ జెందువాని। మొలకమీసంపుఁ దళుకు చేఁగులు
కువాని। నీలిరంగుల నిడివాలు నెఱులవాని। నేనికగుఁగాని మెకపు
రాకొనువాని। నరసి యెవ్వాఁడొ యని సందియంబు వడుచు॥ 76

సీ॥ తలిరువిల్తుఁడొ కాఁడు తలిరువిల్తుండేని వలనొప్పఁ జిలుకరావార్వ
మేది। చలువఱేఁడొ కాఁడు చలువఱేఁడేని మేన్గాని లంగనందం
పుఁగందదేది। గట్టుసూఁడొ కాఁడు గట్టుసూఁడేనిఁ జేవఱలు నూఱం
చులవాలదేది। వెన్నుండొ కాఁడల్ల వెన్నుఁడేనిఁ దలిర్పు చెలువంపు
బలితంపుఁ జిందమేది। పచ్చఱెక్కల పులుఁగుఁ బోఁబుచ్చి మచ్చ।దు

డిచిమగఱాలవాఁడిసైదువఁదొలంగి। వలమురిని బాసివచ్చునీనలు
వురంము। నొకఁడుగానుండునీతఁడింకొకఁడుగాఁడు॥ 77

సీ॥ ఈలేమయెవతొ తొల్మ్లాలవటారంపుమన్నియ ప్రేముడిమఁగువయే
మొ। ఈయింతియెవతొకో రాయంచ వార్వంపురవుతురువారం
పురాణియేమొ। ఈబిడయెవతొకో జాబిల్లిపూదాల్పు చెట్టబట్టినగ
ట్టుపట్టియేమొ। ఈగోలయెవతొకో వేగంటి తెఱగంటిసైదోడుసిరి
దొరసానియేమొ। గాకయీచెల్వు మానిసిగరితలందు। జక్కలం
దును వేలుపుఁజానలందు। ఁబక్కిదొరవంగడంపు రావడఁతులం
దు। నెంచఁగనుఁగొనియెఱుఁగముందు మనము॥ 78

సీ॥ మోముగాదిదినిండుసోమానితొలిఁ బాముగాముగాననిచందమా
మగాని। కురులుగావివినీలిసిరులడాల్గల తేఁటిపరులదార్కొనుక
ప్పూటిరులుగాని। కనులుగావివియెల్లపనులసాకిరిచెల్మిదొనలవిచ్చి
నతమ్మిననలుగాని। మోవిగాదిది మేలుతావిపట్టగుకావిదీవెఁగాచి
నకెంపుతీవెగాని। మించుమెయిగాదునిలుచు క్రొమ్మించుగాని।
కొమ్మగాదిదినుడిపైఁడిబొమ్మగాని। యనుచునవ్వాడవాడలనరిది
వడుచుఁ। జేడెలారసియచొటరాచిఱుతఁగాంచి॥ 79

గీ॥ పాలబుగ్గలుచేరెలక్రాలుగనులు। మొలకకూఁకటులపరంజితళు
కుటొడలు। సిగ్గుఱుంగనిపిఱుఁదులుఁజిన్నినగవు। లలరనడచెడుఁ
బడితప్పటడుగులిడుచు॥ 80

తే॥ గీ॥ అనుచుదమలోనఁదామువాకొనఁగతేసి। వడుగువోడగనిచల్ల
కువచ్చినుంత। డాఁచుకొననేలయొలుఁగెత్తితడయకింకఁ। బ
జలుపిననింపొకొనుగోలుపలుకుమనుడు॥ 81

క॥ మనికితపాటందఁగనిఁకఁ। బనిగాదని తేఁడులోనఁబరికించితను౯।
గనుఁగొనగుములైయటవి। ద్చినవారింజూచియిటులఁ జెప్పఁదొ
డంగె౯॥ 82

సీ॥ వినరె నా తెఱఁగింత విన్నవించెదమీకుఁగలువలదాయ వంగడపు
వాఁడ। బొందితోమింటిప్రోలందినట్టి త్రిశంకుపుడమివలంలికిఁబు
ట్టినాఁడ। నీరేడుదీవులనేలిన మన్నీఁడనలరహరిశ్చంద్రుఁడనెడు
వాఁడ। కోరగాధియనుంగుఁగొమరునకేల్పడి నెల్లఁదేగంబుగని
చ్చినాఁడ। దనకుమునుజన్మమునకునీకొనినజాడ। నొడమెనిడలే
మివెఱపునేఁడెడఁదఁగాఁడ। నప్పఁదిర్చ్చుటకిటనామననుఁగుఁబ్రో
డ। నోడకమ్ముడువెట్టుచునున్నవాఁడ॥ 83

చ॥ అనవుడువిన్నవారలవురా! కడునచ్చెరువిట్టివేడబం।
బునుమునుజూడమెందనుచు ముకుళ్ళనద్రేలిడిమూఁగినిమ్వెఱ౯।
గనుఁగొననంతఁబైతరువుకాఁడెడరింపఁగఁ దేఁడయెల్లరు౯।
వినఁనెలుఁగెత్తిబిగ్గరగ వెల్లడిఁజాటుమనంచునీఁడును౯॥ 84

సీ॥ తనపెన్మిటియవేలుపనుచునోముసొలంతి మంచిగొనంబులమనువ
లంతి। పాడియిాలువులఁదప్పకపెంపుఁగను చామక్రొత్తడియనఁ
గఁబేరొందినలేమ। కలిమిలేములనుబ్బుగలఁకలొందని జోటితన
నుఁజూటినమ్సైఁచితనియుబోఁటి। బొంకెట్టిదోదానిపాల్పెఱుంగ
నికొమ్మపెద్దలన్నెఱంగుముద్దుగుమ్మఁ। బఁడతినమ్మేనవిల్వ్యాఁడీపా
ఱులార। పేరుకొనుమేటిరాచవజీరులార। తోరపుంగల్మిచేమీఱు
బేరులార। కఱువడిఁబాపఁగలపెద్దకాఁపులార॥ 85

గీ॥ గరితతనముగ్రాలఁగార్చిచ్చుఁజల్లార్చి। యుసుఱుబొందిఁబొంది
యుండమమ్ము। నాఁడుబ్రోచినట్టినాపాలిన్నెంపు। బొలఁతినిది
గొవెలకుఁబుత్తుఁగొనుఁడు॥ 86

గీ॥ అనుచుఁగనుఁగవక్షరింత దొనఁకమునుకు। చనరిడస్త్రుత్తికవెులర్వ
నాడుటరసి। జాలివడికొందఱటఁడనచాననమ్ము। వేఁదుఱుగలండె
యిదియేటివెఱ్ఱితనము॥ 87

మ॥ తనకీపైదలియాలటంట, మఱిముద్దానొక్క-ఱేఁడంట, యీ।
వినెఱాయేల్బడిదారవోసెనఁట, శివిన్ వేల్మికైయొక్క-బా।
పనికిన్ సొమ్మిడమాటనిచ్చెనఁట, యప్పైకంబుచేలేమినీ।
ననఁబోణిన్ వెలఁబుచ్చువాఁడఁటకదే! నంజెల్లరే!! వింటిరే!!!॥ 88

గీ॥ కొలఁదిగుఱ్ఱెఱింగితలకొని తేగంబు। నిడఁగవలయుఁగాకయెవ్వరే
నిఁ। గన్నవోవునంతకాటుకఁబెట్టుకొం। దురెతలంపనెంతమడు
కుఁదనము॥ 89

క॥ అనిపలుకఁగొందఱయ్యెడ।వినియానొనచ్చినట్టివిడిముడికకటా।త
నయాలునమ్మువేఱెడి।మునుగనివినమింకనెట్టిమొఱకులుగలరో 90

ఆ॥ తన్నుఁగట్టుత్రాళ్ళుదాఁదెచ్చికొనుమాడ్కి-। నితఁడెతలముగాని
యీపినిత్తు। నంచుఁబలికియతివనమ్మెడినెవరేమి। చేయఁగలరుతా
నచెడఁగనున్న॥ 91

తే॥ ఎవఁడొనిజమరియైయొకండెచ్చిమున్ను।పదవిఁగనెనంచునితఁడు
నప్పగిదినడువ। నమ్మెఁగాఁబోలుపులిఁజూచినక్క-వాఁత। వెట్టు
కొనెనంటయిట్టిదౌవినఁగఁబుడమి॥ 92

మ॥ తనకున్ మాలినదమ్మమెందుఁగలదే, తాఁబెట్టఁగానున్నమ।
న్ననవార్యంబులో, తేరులో, నవరులో, నల్లిండ్లో, యేనుంగులో,।
గొనబౌసొమ్ములో, గాకమన్నెఱికమున్ గోల్పోవఁగానెల్లని।
చ్చి, నెఱపైదలిమిన్ననమ్మినసిఁడిన్ జేఁగూర్పుచోప్పొప్పునే!॥93

మ॥ సరె, యివ్వెంగి యిట్టులీకొనిమెఁబో, జాణండునన్నింటనే।
ర్పరియాగాధియనుంగుఁబట్టి, యకటాపాటింపకాగాములన్।
వరకుల్ దార్చిపసిండిదండఁదగునే, వాలాయమున్ బెట్టకీ।
వరిమేమిచ్చినఁగొంచుఁదాఁదనివిఁబోవంజెల్లుఁగాకెప్పుడున్ 94

క॥ ఇచ్చెడివానింజూచిన। జచ్చెడువాఁడేనిఁజేయిజాఁచునన్ హేఁ।
డిచ్చినఁగొనితనియకమఱి। నచ్చికఁగొనఁజూచుఁదబిసిద్ధైతాన
వురా॥ 95

ఆ॥ గీ॥ అటులవలయునన్నయానాఁటికానాఁటి। కరుగుదెంచిసొమ్ము
దిరియరాదె। బళిరపాదుగుఁగోసిపాలుఁద్రావెడుమాడ్కి।
మొదలుముట్టఁగొనఁగమొగియుటురవె॥ 96

తే॥ గీ॥ ఇంతకునుదొల్లిఁదావట్టిదంతయనుచు। వీడువిడిజోగిముదుకఁ
డైనేఁడుముసలి। ముప్పునఁదొలిసమర్తనామొనసిమరల। గ
ల్గినాఁడేలఁదలఁచెఁగాగాధిపట్టి॥ 97

క॥ ఈగాధిపట్టిగాదే। తాఁగోరివసిష్ఠుఁడోముతనవెలియావున్। వేఁ
గొనఁగనిపోరాటన్। వీఁగినవాఁడిప్పటికినివిడఁడాచలమున్॥ 98

గీ॥ మున్నునేల్పడిఁజలమూనుటెన్నసొజ। మగుఁగదా, పాఱుతబిసి
తానయ్యుఁబాము। ముదిరిగామైనక్కైవడిమొదటిఘూళ। తనమున
మఱింతకంతకెచ్చెనుదలంప॥ 99

క॥ అనివారివారికటఁదోఁ। చినక్కైవడినాడనాడఁజేరంగావ। చ్చిన
మఱికొందఱువొడగని। కనుఁగొనుఁడీపాఱువారిక్కఱ తలుపుడ
మిన్॥ 100

ఉ॥ అక్కజయే మొగల్గెఁదిరియన్ జడదారికినంచునుల్లమున్।
జక్కపడంగ వేఁడినదెజాగని రాచఱికంబు నెల్లఁదా।
మక్కువ దారవోసెఁ గదమన్నియ, యింతకు జోగి వేడ్క పెం।
పెక్కుడుఁ గాంచెనే, తనివియొక్కడదీ యెడఁబాలు వారికిన్ 101

క॥ తనివిన్ గాంచుటుండఁగఁ। బనివడి జోహారొనర్పఁ బాలుండు
గొహా। రొనరించు నన్న నానుడి। వినియున్ గనఁగల్గెనట్టి వితమీక
నులన్॥ 102

చ॥ వడుగఁడు జన్నిగట్టొకఁడు వావిరి లేమిడిఁ దోఁగినట్లు మై।
బడలిక వేసమూని తిరిపంబుఁ గొనంజను దెంచి నేలమూ।
డడుగుల వేఁడి వేఁడి బలి నక్కటక్రిందికడంగఁ ద్రొక్కఁడే,।
తడవినఁ బాలుటయ్యలకతల్ గలవివ్వహి నెన్నియేనియున్॥ 103

చ॥ కొలఁదిగఁ గశ్యపుండు మఱికొందఱు బెట్టుదలిర్ప గండ్రగొ।
డ్డలిదు నెదారి చేఁదమకు తావుగఁ బంటవలంతి నెల్లఁదా।
మలవడఁ గాంచి తుట్టతుద కాతని నెంచు ననుండనీకపోఁ।
గలఁచరె, యింక నెంతటికిఁ గారు తలంపఁగ నేల వేలుపుల్॥ 104

ఉ॥ వాసిమనీఁడొకండు మును బత్తియడంకువ లొప్పఁ బూజలెం।
తో సమకూరఁ దెచ్చి తిననోగిరముంచిన రేఁగి జోగిమ।
ర్యాసుఁడొకింతయొంచకె సరన్ గసరెత్తి కవించి తేనిదా।
గాసిలఁ జేయఁడే హితవు గాంతురె పాలులు మేలొనర్చినన్ ॥105

చ॥ ఎడయక పాడిచొప్పకరి కేర్పడఁ బెక్కులు నీతకంబులన్।
నుడువఁగలారు గాని మదినూల్కొన నవ్వహిఁ దారొకప్పుడున్।
నడువరు; మేలుఁగొన్న తొలినంటుఁ దలంపరు, కంటగింపఁదో।
డ్పడుదురు, చూడఁగుచ్చితులు బాపలు, వారలమాట లేలొకో॥106

చ॥ అనిపలుతీరులన్ దెగువ నాడికలాడఁగ నేల వేలుపుల్ ।
వినిమన వారి సేఁతలకు వీరలపల్కులకున్ సరే, మొదల్ ।
గొనియెఁగదా నెఱన్ దవిసి గోరిన కైవడి నంతఁ బోకకోం ।
జినఁబరువుండు నేయనఁగఁ జేరువనందొక పాఱుఁడోర్వమిన్ ॥ 107

చ॥ తనకలినైతలంపఁగ ఉదల్ పచరించెదపిట్టి యేంద్రుఁగా ।
కనదల వేఁడ వారిడుదురా, యితఁడింతకు దీననేకొనల్ ।
గనియె, నెఱుంగవా మునముకా చిన చెట్టు కెరాళ్ళ దెబ్బలం ।
చనినుడువంగ, వింగడములాడకు మన్నమఱొక కుఁడం ములోన్ ॥
108

చ॥ సరెసరె నేలమెవ్వరిది సాకత మొప్పఁగఁ బాఱులీఁగదా ।
దొరతనమందిరి దొరలు దో ల్తు, నటుండఁగనట్టి వారికిన్ ।
మరలను నేల తేలిడుటమంతగు, నెందును సొమ్ము సొమ్ములోఁ ।
బొరయుట నాయమంచు నగుపోఁడిమిఁ బల్కుచుసుండ నత్తఱిన్ ॥
109

ఉ॥ కొందఱు సాహులందుగు మిగూడి కటా మనకింత సొమ్ముగ ।
ల్గెందని వారనంచుఁ బనికిన్ గరువంబున రాణివాసమం ।
దుందనరారు రాచచెలిఁదొత్తుగ విల్వఁగఁ బాడియా నెయెు ।
య్యందమయంత వారె మొగియందగు దీనికటంచు వెండియున్ ॥ 110

క॥ ఏనుంగు రొంపిఁ జిక్కిన । నేనుంగయు మోపుఁగాక యెత్తఁగఁ బూవున్ । మానిఁగ జాలు నె మనమా । వానీంద్రుల నైన విలువవలదే వెలఁదిన్ ॥ 111

క॥ అని వెనుదీయఁగ తేనిం । గనివడుఁగ కర్ణుకు విలువఁగల వారినయం । బున రాఁబట్టుము బేరం । బొనగూర్పు మటంచుఁ గ్రుచ్చు చుండఁగ నంతన్ ॥ 112

శా॥ ఆలోఁ గౌశికుఁ డేగి చాయచొ జనొయ్యం జూచి నాకింతయుఁ।
మేలుఁ జేయుము నేలవేల్పవయి నెమ్మిఁ గాశిసొమ్మందఁ బ్రో।
యాలిఁ విచ్చెడిప్రొద్దు వంగడపు తేఁడౌ నాహరిశ్చంద్రునిఁ।
వాలాయించి నిజంబు పట్టుడిపి నా పంతంబు నెగ్గింపుమా॥ 113

క॥ అదితప్పిన నయ్యోలిక। ముదితఁ గొనిపనుల గొనుము మోమోడక
చె। ప్పెద నొక్కటి మఱవకుమ। య్యదిక్రొత్తడి, వేఱుగాఁగ నర
యకుమనుడుఁ॥ 114

సీ॥ నుమటఁ జాలిన మూఁడు పుదియ బొట్టులతోడఁ గాఱొఱ్ఱన్న నలుపు
నైకజుకుతోడ। పిసక నైజడగట్టిపిరిగొన్నసిగతోడఁ గసటుగా తె
డుఁగుంటకనులతోడ। గుమురుగొన్నట్టిగడ్డము మీసములతోడ నొచ్చి
ళ్ళువడుఁ బొక్కి నోరితోడ। వయి నెన్ను లేర్పడఁబడుఁగుటోలముతో
డగవులఁబోలెడుత్త్రచెవులతోడ॥ నిడుపు మెడతోడ ముడుకజం
ఘెములతోడ। కుంటి కాల్బోయితో వెన్ను గూనుతోడ। నేవఁబుట్టించు
రూపొందియాపిలారి। కరిగియటఁగాలకౌశికుండనఁ జెలంగి॥ 115

ఆ॥ కాఁపురంబు సేయఁగా నందు గంతకుఁ। డగిన బొంత దౌరి కెఁడిన
కనంగ। గలహకంటినాఁగఁగలికి నొర్తుకఁ జెట్ట। వట్టిసతము లేకి బ్ర
తుకు గొనుచు॥ 116

సీ॥ సబముల మోచి బిచ్చము లెత్తికానియూపులకొగ్గి సీరు కాసులు గడిం
చి। అశ్వదిప్రాలిన్నయూడలమీఁదఁబడఁజల్లిగొనిగుడ్డెం లేసిఁగొ
నఁగగొంజి। ద్రవ్వేళ్ళన్నిబాగొగు నాళ్ళు నీకిపియుంచుఁగెతయ్యాయ
వారంపుగింజ లెత్తి। కుడవకొక్కరికిఁదానిడకకడుఁ జీకి నైమిండ
తష్టెఁగ సెండి సిండఁ జేర్చి। యరసి నా వెంపుగలదొ త్తా నంచు ఖంచు॥

ఘుపులకు నేగి తేన్పఁగాఁగుడిచియిట్లు। ప్రొద్దుగడపుచు నానాఁటి
పూఁటఁగాని। వీఁదిఁజనుచుండియుటగుంపు వెలయు టెఱిఁగి॥ 117

చ॥ ఎడనెడవావిరిఱ బికిర మెత్తినగింజలమూటలట్టుపైఁ।
దొడిఁబడఁజింపి పేలికలదోవతి కాళ్ళ బెనంగమాసిప్రాఁ।
బడుసులిజన్నిదంబు లెదఁబాటిలఁగా గోడుగొండుమూఁపుపై।
నిడికొని చేతనూఁతఁగొనియే మొకొ గుంపనివచ్చియచ్చటఱ॥ 118

చ॥ తననన బోణివిల్చుఁడనితద్దయు నందఱ వేఁడురావలం।
తినిదొవసూడువంగసపుదిట్టఁగనుంగొని నేఁడు చికెఱఁజే।
కొనఁగమనీఁడటంచు మదిఁగోరికలీరికలెత్తఁజేరడా।
సినముగపుట్టు రాయనికిఁ జెచ్చెర నేలిక్రమొ కెఱ్రమొకెఱనఱ। 119

తే॥ గీ॥ ఎవఁడవో నీవు నీకొలంబే మొతొలుత। తెలిసికదనిన్ను దీవింపవ
లయు మాకు। నైననినునీ తెఱంగును నరయ మదికి। నొండువిత
ముగఁదోఁచుచునున్నదిందు॥ 120

చ॥ కడుగడిపోతు మాడిఱ మెయికండలునిండఁగ బల్మికల్మిఁజే।
వడిఁబరువంబునుఱ గనినవాఁడవు పాలికిఁగూలికేగుటో।
మడఁకలమన్నుటో పసులమందలఁగాచుటొ కట్టెలమ్ముటో।
కడఁగియొనర్పకీబ్రదిమిఁగాంచుటకంటెను జావువోలదే॥ 121

శా॥ ఆలాయిచ్చెలిసీకు, గాముసుమి, యశ్లైనఱ వెలంబుత్తువే।
పోలంజూడఁగఁ దెర్వుఁబట్టిచనుపూవుంబోఁడినొకఱర్తులో।
జాలిఱ బోకడవెట్టిపట్టితొడవుల్ జంకింపఁగాదోచినేఁ।
డాలంచీమొఱఁ దెచ్చియమ్మెదవు, నా కానేర్పఁగాఁ జెప్పుటల్ । 122

చ॥ తెలియఁగనయ్యెనీవుగడిదేఱినదొంగవెఱింగి రేఁడలా।
గులునినునిప్పుడేకొఱతఁ ద్రోయుమరచ్చలమూని, కానని।

చ్చెలి నెట కేనిఁ బోఁబనిచి చెచ్చెరఁ బాసి మొఱంగు, కానిచోఁ।
దొలఁచుము వేగ నాకిపుడు తొత్తుగ నేనినుగాచిపుచ్చెదన్॥ 123

మ॥ అనుచున్ ఱేఁడనునవ్వి, యోపుడమి వేల్పా! చెప్పెదన్ విన్ముత్ర।
చ్చన గాదె నుత్రిశంకు చూలిని, హరిశ్చంద్రుండ, మున్గాధిరా।
యనుఁగున్ బట్టికి జన్నపున్నెలగ నీయన్ లేమి వాతప్పుగ।
ల్గున కానెంచి వెలందినమ్మెదను గొన్గోలందఁగా నీయెడన్॥ 124

శా॥ నీవీపైదలి విల్వనున్నఁ బసిఁడిన్ జేఁజేర్పు, కాదేనినీ।
త్రోవన్ బొమ్ము తొలంగి, రజ్జులిట నాతో నేల ప్రేలంగ, ము।
న్నె వేలేఁడులు నేల నేలితిఁగదా యెన్నండు ప్రముచ్చన్నప।
ల్కెవీటన్ విన. నేఁడు నీవలన నేనిన్నాళ్ళ కాలించితిన్॥ 125

మ॥ పురమున్ జొచ్చి, నరాజిఁ బూని పగఱన్ దోరించి గెల్పొందివా।
పిరి నేలన్ వడనేలు ఱేఁడు, తఱిదప్పన్ బోయొకప్డింత, చె।
చ్చెర నేదో తగు పాడి సేఁతమనఁ దాఁ జేపట్టుఁగాకెందుదోఁ।
గురుకర్జంబున కొగ్గనే, విడువు నీకు వ్వాడపుం జెట్టలన్॥ 126

శా॥ ఆఁకొన్నన్ దఱిఁ ద్రొక్కి చిక్కువడి పేరాదన్ గరంబున్నన।
ఱ్ఱాఁకన్ గూలిన సింగమాము మెఱయన్ హత్తిన్ వడిన్ మొత్తిచే।
పీకన్ జీలిచి నెత్తిక్రొత్తమెదడే వేమెక్కుఁగాకెందుఁబు।
ల్చేకొనెంచునె, చెల్లప్రముచ్చిలఁగ వజ్జీరుండు దానేర్చునే॥ 127

శా॥ అందున్ బాలుఁడవీవు, పాడి తెఱఁగుల్ హాలెమ్ము వాక్రుచ్చనే।
ర్పుందోరంబుగఁ గాంచు ప్రోడవుకదా, పోలంగ నీవిట్టులా।
డందోసంబునఁ గాల కౌశికుఁడు కట్టాయెను దొల్తొల్తనీ।
చందంబింత యొఱుంగకంటిమి దినన్ సైరింపు దీవించెదన్॥ 128

మ॥ అకటా యీపుత్రశోకము బొట్టియవె, యయ్యో రేహరిశ్చంద్రమో।
లికవే, నీకెటువంటి పాటొదవె యీరీతిన్ బిల్వ కష్టంగ, నీ।
వెకదా జన్మమొనర్చి పాములకుఁ దస్వేన్ గోరినట్టీవిపీ।
డు నిమ్ముచ్చిన వాఁడవా హా! నినుజూడన్ జాలి నాకయ్యెడిన్।129

గీ॥ పని సేయువారలిట నెందఱున్నను। నార్చువారుగాని తీర్చువా
రు। గారు వినఁగ నింతకలఁగకుమంచురు। కానిత్రోవను బడఁగఁబూను
వారె॥ 130

పంచపాది॥ శా॥ వినవే నీకు నితంబుఁ జెప్పెదను తోఁడా! యింతపాటం
పునీ। తో నా కౌశికుఁ డంపినట్టి వడుగున్ దోర్ద్రోనఁ బంగించి విము। న్నినే
పొమ్మంక యేది పొమ్మనుము, తానేగున్, నిరాబారియున్। బోసీరాని
బిరాము గాయనుచు నాపోవున్, గటాదీనికీ। చానన్ బోకడ వెట్టె
పెలవినుమీ చందంబు మేల్గాదొకో॥ 131

క॥ కడఁగి తనవారు లోఁతుకుఁగాని వారు। కడకుఁ దీర్చురనందొల్లినుడు
వపినవె। మైనవారేమి చెప్పిరో యేనువింత। వాఁడనయ్యును దగ
వింతవలుకు వాఁడ॥ 132

గీ॥ పెండ్లి నెనయించు తజిఁ బూవుబోండ్ల యెడల। నాలఁ బాటుల మను
పున నీలువు సుఖు। లోఁ అగనుండిన విడిముడి సఖుఁగసువహ్ని। బొంక
దోసంబుగాదం ద్రుప్రోడలెల్ల॥ 133

శా॥ ఈ వాపుట్టిన నాఁటఁ గో లెకలుముల్ హెచ్చిల్లఁగా నేల్బడిన్।
తీపిన్ గాంచిన వాఁడవౌట నిటఁ గంటే నీకు నీపట్లమే।
త్నేవన్ బెంతయుఁ దోఁచదయ్యో సరవిన్, నీవీ జగంబందుఁ గ్రొం।
బ్రాపున్ జేకొనను న్నఁ జెప్పెదను లోఁ బాటింపుము చొప్పునన్।134

క॥ తెలిసియు తెలియమినోతొలి। నెలగని రాజారికిత్తు నేననియెఱుఁ
గక। బలికితివిప్పుడు సరెనా। పలికిన వెరవునను వడుగుఁబంచెదవు
కదా॥ 135

సీ॥ కలవారికడనప్పుగలనోడుంబడికలనక్క ఱకనివడ్డికప్పులంది। ఎల్లినేఁ
టఁబసిండిఁజెల్లింతుననిపలికి - గడుపింతకడపికన్బడక మొఱఁగి। పె
ఱయూరికేగిదబ్బఱపేరుఁగొని తొత్తునప్పులిచ్చినవారలడుగడా
య। నెటకేనిఁగాఁపురంబెత్తియయ్యెడసు నుగొనఁగవారరు జేరఁ
గినుకఁబూని। వసరియూరెవ్వరనిక్రుచ్చివామలాడి। క్రంతకీడిచి
తెలిగొన్నఁగానరవడి। యెకిరిడిపటంచుఁగిసరించియేలినొట్టు।
(బెట్టుకొనిగంటుముంచఁగాఁ బెనఁగుటొప్పు॥ 136

చ॥ అనవుడు నేవగించుకొనియారచె నంటి తెఱంగులించువా।
కొనియెదు నానగండవయి, కొల్పవుసుమ్మవియింకఁబైదలిక।
గొనుతలఁపున్నఁ గైకొనుముకోరినలిబ్బినొసంగి, కానిచోఁ।
జనుమన తేనినిబ్బరిముసారెపలంచుచుఁబొఱుఁడిట్లనుక॥ 137

చ॥ మనువుకొలంబునక దగవుమన్నిఁ జెలంగినరావలంతివి।
వనుకొనియయ్యొమిన్నకయయూఱడిబ్రుంగుమవంచునీకు వే
లెనయఁగఁ జెప్పితిక దలఁపవీవికనీతలవ్రాలదెట్లొయి।
ట్లొనరెడినద్దిహోఁ మడువనోపుమ రేమొవరేమిచెప్పినక॥ 138

గీ॥ ఎందు రాచవారలం మునమిను కెంపు। వంగసంబువారుపాఱువా
ని। పలుకుప్రాఁతబలుకుబలెఁగొందురిటనీవె। వండవోనయంబు
వలుకవినవు॥ 139

గీ॥ ఈవు రాజవౌ రౌతవౌ యేరికెఱుఁగ। నగును బొఱుండనౌట నేజగ
ముహితవు। నరసిపలికితినాలిఁబోనమ్మునీకె। జాలిలేదటయింక
నాకేలవగవు॥ 140

గీ॥ ఇంతకీవిట్లునను మాటికెల్లిసముగ। ఁబలుకుటఁదలంపనన్నొకబడు
గుఁబేద। పాలువానిగఁజూచియిప్పుడఁతిఁగొనఁగ। ఁజాలఁడనికడ
యెంచెము సరకుగొనక। 141

చ॥ కొలఁదియెఱుంగవోరివిను, గోణముగట్టిన నాఁటనుండిపీ।
న్గుల వెస మోవి తేగములగోఁజిపసిండిగడించివడ్డివ।
ట్రిలఁగనుటంక మొకఱ్ఱటికి రెండును మూఁడును నాల్గుఁగట్టిసా।
త్తైలయఁగఁజేర్చితిన్ మదిని నేమనుకొంటివొ నేనలంతినే?॥ 142

మ॥ అని తానప్పుడు మాటదించికొనిచయ్యన్ విప్పియెంమండి తె।
చ్చెనొ పాలుండు పసిండిటంకముల రాసిన్ బోసి, కైకోలె, చెం।
దెనె, నీజట్టియటంచు మేకొలిపి తేనిన్, గినఱ్ఱజా గేమిఁకన్।
జను దెమ్మంచుఁగడంగి చంద్రమతిఁ గ్రన్నన్ జీరఁగానంతటన్॥ 143

మ॥ తెరలన్ వంతగనుంగవన్ వఱదలే తేరంగ, నజ్జోటిలో।
దురపిల్లన్ జనమూఁడునాలుగడుగుల్ దొట్రిల్లము న్బెట్టిఁజె।
చ్చెరనమ్మాయనికొంగువట్టిపసిగాసిన్ లోహితుం డేడ్వ వం।
దురి తేఁడిట్లనెఁగాల కౌశికునకున్ బోలంగడస్గుత్తికన్॥ 144

గీ॥ ఆవుఁగొని క్రేపుఁబాపుదురే! వటింప। విలువనున్నవరాలిన్ని వేలొ
సంగు। మిపుడు తనతల్లి వెనుబడి నేగవేగఁ। బని చెదను పీని నాముద్దు
టనుఁగుఁబట్టి॥ 145

మ॥ అననాకల్లరి నేలజే జెయనునొరావింత! యెంత్రైననొ।
ప్పు నెనీవాడు తెఱంగులావుఁగొనఁ గ్రేపున్ వెంటఁబుత్తెంపఁగా।
నన్నవొ చందముఁబాడియున్ గలుగ, నీవానాశడ్గన్ నేఁడుసా।
త్తును రాఁబట్టుటతల్లిపిల్లలకుఁదోడ్తోజట్టివేర్వ్రాఱుగన్॥ 146

గీ॥ పలుకకున్న నావుపలుపునకొకజట్టి। యనుచునింక నేమియటమటిం
చి। వాదులాడనున్న వాఁడవొ నిలుపునీ। జాణతనములిందుజరు
గవనుడు॥ 147

క॥ బళి! యమ్ముడుతటి నాగా। దిలిపైదలివిలువనీకుఁ దెలిపితిఁగానీ।
యెలకందఁబేరుకొనియు। వ్వేలలో వాఁడనుచుఁదొలుతవినిపించి
తినే?॥ 148

క॥ ఏలా వెడపలుకులుకొనఁ। జాలితి వేనిఁబసిండిచొకంబిడునా। చూ
లినొసంగెద, లేదా। ప్రేలకపొమ్మనుడు, నేలవేలుపుగినుకన్॥ 149

గీ॥ విలువఁగనుదాఁకనీవేమిపలుకనున్నఁ। బలుకఁదగుఁగానికైకోలు
వడయఁబేర। మాడియీకోలుఁగొనుగోలులైనపిదపఁ। బొసఁగద
ననేనుబోము నేనిసువువదలి॥ 150

ఉ॥ ఇంతకుగాధిపోఁటనికినీకొనఁగల్గినతొంటిలిబ్బికిన్।
గొంతకొఱంతయయ్యెననికూళతనంబుననిట్టులాడెదో।
క్రంతలనెందునేమొఱఁగికన్నమువెట్టియొదారిగొట్టియో।
సంతనఁదెచ్చియిమ్మిచటసాగవునీవెడవాదులెంతయున్॥ 151

క॥ అనికాలకౌశికుండటు। పెనపరిమైకినుకదొనఁకబేరజములువా।
కొనుచుహరిశ్చంద్రునితోఁ। జనుదెంచినయల్లబమ్మచారింగనుచున్
152

క॥ ఈవాగాధికొమారుని। వావాదులఁదడవుఁబాడివహినేర్చితిము।
న్నీవైనఁజెప్పవలదే। మావాకాటుడుగఁదగవుమారామిచటన్॥
153

గీ॥ నావుడామ్ముంజిదాలుపారావలంతి। నరసియదినీకునీయకోలైనఁ
దోఁచి। నదిమెఱింగింతునీకిందునాయమనవు। డొడఁబడెదఁదె
ల్పుమన వేడ్కనుబ్బివడుగు॥ 154

చ॥ తొలుత వెలందినమ్మ్మి తఱిఁదోఁపఁగఁబట్టికి వేఱుజట్టియై।
వలెనని వేట తెల్లముగ వాకొనవంచునఁ జేసి తల్లినిన్।
పిలిచి తనర్చు నిప్పుడమి వేల్పునకిచ్చె జనీయఁ బాడియౌఁ।
గలిగినచొప్పుఁ జెల్పితినిఁకన్ వెనుదీయుట మెప్పుగాదనన్॥ 155

ఉ॥ అప్పుడు కాలకౌశికుఁడహో యనియర్మిలిఁ బాఱుపోఱనిన్।
మెప్పునఁ గౌఁగలించికొని మేనిమురన్ దమిఁ డాయఁదీసి మా।
యప్పకనుంగొనన్ జిఱుతవయ్యుఁ గొనంబులఁ బెద్దవీవటం।
చొప్పిద మొప్పనొండొరులు నొద్దిక లాడుటవించునయ్యెడన్॥ 156

గీ॥ తగవుఁదీర్చెదనని వచ్చి తడుపుదారి। యుచ్చకంబులు వఱకఁగా నిం
కనేమి। సేయఁదగుఁదొల్తఁ దానేమి సెప్పనదియ। నాయమని
యొప్పిమఱిదాని ద్రోయుటురవె॥ 157

గీ॥ ఓటఁదలఁ బెట్టి రోఁకటిపోటు నకును। వెఱవఁ జెల్లునె తనతల్లి వెంట
